క్లుప్తంగా

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత



పరకాల: మండలంలోని పోచారం గ్రామానికి చెందిన దోమల శ్రీశాంత్ తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. వెంటనే సీఈఐఆర్ అప్లికేషన్‌లో నమోదు చేసుకోవడంతో పోలీసులు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. శనివారం సీఐ కిషన్ బాధితుడికి సెల్‌ఫోన్‌ను అందించారు. మొబైల్ పోయిన, దొంగించబడిన వెంటనే సీఈఐఆర్ అప్లికేషన్‌లో నమోదు చేయాలని పోలీస్‌లు తెలిపారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

దామెర: మండలంలోని ల్యాదెళ్లలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌చందర్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఐఎంఏ, రెడ్‌క్రాస్ సంయుక్తంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుందని, మండలంలోని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆరోపణలు మానుకోవాలి

కమలాపూర్: మండల కేంద్రానికి చెందిన మొగిలిచర్ల లక్ష్మీ తన ఇంటి స్థలాన్ని ఆక్రమించారని చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు మొగిలిచెర్ల భిక్షపతి, వీరస్వామి, రాజు అన్నారు. మండల కేంద్రంలోని శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. గత రెండేళ్ల క్రితం మొగిలిచెర్ల లక్ష్మి, శిరీష, విలాస్, అన్వేష్‌లు దౌర్జన్యంగా తమ స్వంత స్థలాన్ని ఆక్రమించుకున్నారని అన్నారు. గ్రామ, కుల పెద్దలను ఆశ్రయించి సాక్ష్యాధారాలను చూపించామన్నారు. లక్ష్మి కుటుంబీకులకు తమ స్థలం నుంచి దారి గాని, ఎలాంటి ఇతర హక్కులు లేవని గ్రామ పెద్దలు తీర్మానించారని తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ



ఐనవోలు: అంగన్‌వాడీలను క్రమద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ నెల 28వ తేదీన హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర వ్యాప్త జీపు జాతను జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు.

ఇంటింటి యాత్రను అడ్డుకోవడం సరికాదు

ఆత్మకూరు: గడపగడపకు గన్నోజు యాత్రను ప్రతిపక్షాల నాయకులు అడ్డుకోవడం సరియైనది కాదని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గన్నోజు శ్రీనివాసచారి, రాష్ట్ర నాయకుడు కందుకూరి నరేష్‌లు శనివారం ప్రకటనలో ఆరోపించారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు తన పోరాటం ఆగదని, ప్రతిపక్షాలు తన గొంతునొక్కేందుకు ప్రయత్నించడం హేయమైన చర్యన్నారు. ఎవరు అడ్డుకున్నా యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నడికూడ: మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన బీసీ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు తండ్రి రాజీరు శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్ నాయకులు, ఆరె సంఘం జిల్లా, మండల నాయకులు, జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమ్మె నోటీస్



కాజీపేట: గ్రామ పంచాయతీల్లో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. లేకుంటే జులై 6వ తేదీ నుంచి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ సంధ్యారాణికి శనివారం వినతి పత్రం అందజేశారు. వరంగల్, హనుమకొండ జిల్లాల జేఏసీ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చాతల్ల సదానందం, చాగంటి మల్లయ్య, సీఐటీయూ నాయకులు రాగుల రమేష్, వంగ రవిందర్, రావుల రమేష్, తరగం శివ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి



కమలాపూర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

కమలాపూర్: ముదిరాజ్‌లను దుర్భాషలాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మండలంలోని ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముదిరాజ్‌లు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను యావత్ తెలంగాణలోని ముదిరాజ్‌లు తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. లేని పక్షంలో కౌశిక్‌రెడ్డిని గ్రామాల్లో తిరుగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కౌశిక్‌రెడ్డి తన స్వార్థం కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ ద్రోహి కౌశిక్‌రెడ్డి అని నినాదాలు చేశారు. సీఎం కేసీఆర్ వెంటనే స్పందించిన అతన్ని బర్తరఫ్ చేయాలని సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు మౌటం రమేష్‌బాబు, సంపత్, మొగిలి, శ్రీనివాస్, సతీష్, రమేష్, రాజు, సదయ్య, అశోక్, రాజశేఖర్, తిరుపతి, భాను, భిక్షపతి పాల్గొన్నారు.

దామెరలో..

దామెర: ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) మండల అధ్యక్షుడు తక్కళ్ల నరేష్ డిమాండ్ చేశారు. దామె మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న ముదిరాజ్ కులస్తుడిని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి నిర్బంధించి పరుషజాలంతో దూషించడం సరికాదన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలకు కౌశిక్‌రెడ్డి క్షమాపన చెప్పే వరకు ఊరుకునేది లేదన్నారు. కులాన్ని దూషించే హక్కు కౌశిక్‌రెడ్డికు లేదని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: ముదిరాజ్‌లను దూషించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకుడు, బీజేపీ మండల కార్యదర్శి బయ్య పైడి శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవమరించడం తగదని పేర్కొన్నారు. రాజకీయ స్వార్థం కోసం కౌశిక్‌రెడ్డి మొండి వైఖరి ప్రదర్శిస్తున్నార్నారు. రానున్న రోజుల్లో ముదిరాజ్‌ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న సఖి సెంటర్ వర్కర్

ధర్మసాగర్: మహిళా చట్టాలపై ప్రతీ ఒక్క మహిళా అవగాహన కలిగి ఉండాలని సఖి సెంటర్ వర్కర్‌లు హరిత, వినీల సూచించారు. మండలంలోని ధర్మాపురంలో శనివారం సఖి సెంటర్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. సఖి సెంటర్ లక్ష్యాలు, అందించిన సేవలను వివరించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదు రకాల సేవలపై అవగాహన కల్పించారు. బాధితులకు కౌన్సిలింగ్, వైద్య, పోలీస్, తాత్కాలిక వసతి, న్యాయ సాయం వంటి ఐదు రకాల సేవలను గురించి వివరించారు. గృహ హింస, లైంగిక వేధింపులు, పనిచేసే చోట వేధింపులు, అత్యాచారాలు లాంటి వాటిపై రక్షణ పొందేందుకు సఖి సెంటర్ సహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని, ఆపదలో ఉన్న మహిళలు 181 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్‌లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ధర్మసాగర్(వేలేరు): మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో ఫిజిక్స్, ఫిజికల్‌సైన్స్ సబ్జెక్టులను బోధించేందుకు అధ్యాపకులను నియమించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రౌతు అజయ్ కుమార్ శనివారం ఓ ప్రకటలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు tsrsvelair@gmail.comకు రెజ్యూమ్ పంపించాలని కోరారు. ఈనెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, బోధన అనుభవం అకాడమిక్ రికార్డ్ ఆధారంగా డెమోకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు.

ప్రైవేటు పాఠశాలలపై ఐటీదాడులు చేయాలి



మాట్లాడుతున్న మైస ఉపేందర్

ధర్మసాగర్: ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలపై ఐటీ దాడులు నిర్వహించాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్‌మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కరుణాపురంలో గల ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులను శనివారం ఆయన పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల యామజమాన్యలు పుస్తకాల కొనుగోలు, అధిక ఫీజుల వసూళ్లు చేస్తున్నారని రోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు ఇష్టానురీతిగా ఫీజులు వసూళ్లు చేస్తూ నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, రవిచంద్ర, వినయ్, రవి, రాజేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి



గుడిసె స్థలాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

ఎల్కతుర్తి: ప్రభుత్వ స్థలంలో గుడిసెలు ఏర్పచుకొని నివాసం ఉంటున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని గుడిసె వాసులు శనివారం తహసీల్దార్ సిరాజుద్దీన్‌ను కోరారు. సూరారం శివారులోని ప్రభుత్వ స్థలం 566 సర్వేనంబర్‌లో వివిధ గ్రామాలకు చెందిన నిరుపేదలు గుడిసెలు ఏర్పచుకొని నివాసం ఉంటున్న వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. కాగా తహసీల్దార్ గుడిసె స్థలాలను పరిశీలించారు. నిరుపేదలమైన తమకు పట్టాలు ఇవ్వాలని గుడిసెవాసులు కోరారు. సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, నిమ్మల మనోహర్, అంబాల స్వామి, సూర మొగిళి, మత్రిపెల్లి తిరుమల, పోచయ్య, విజయ తదితరులు ఉన్నారు.

ఒకరికి గాయాలు

పరకాల: ఆర్టీసీ బస్సు ఎక్కే క్రమంలో ప్రమాదశాత్తు జారీపడి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన స్థానిక బస్టాండ్‌లో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల పోచంపల్లి గ్రామానికి చెందిన ఐలుమల్లు తన స్వగ్రామం పోచంపల్లికు వెళ్లేందుకు బస్టాండ్‌కు వచ్చాడు. ఈ క్రమంలో వెంకట్రావుపల్లి బస్సు కదులుతుండగా ఎక్కబోయాడు. దింతో ప్రమాదవశాత్తు కిందపడి పోవడంతో వెనుక టైర్ అతని కాలుమడపై నుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్ర అతనికి తీత్ర గాయాలు కాగా ఆర్టీసీ అధికారులు 108లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికు తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీస్‌లు తెలిపారు.

మోదీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి



పథకాలను వివరిస్తున్న విజయ్‌చందర్‌రెడ్డి

దామెర: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి పరుగులు పెడుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన నిధులుగా చెప్పుకుంటుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ రతన్‌కుమార్, మండల అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శులు రాజ్‌కుమార్, సతీష్, సుమంత్, జగన్, శ్రీనాథ్ పాల్గొన్నారు.



ఎల్కతుర్తిలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

ఇంటింటా ప్రచారం

ఎల్కతుర్తి: ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొమ్మిది సంవత్సరాల పాలనను వివరిస్తూ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు, సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ హాస్‌ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మండల అధ్యక్షుడు చిరంజీవి, నాయకులు ఆడెపు శ్రీవర్ధన్, వెంకటేష్, మధుకర్, సధానందం, మధుసూదన్, దేవేందర్‌రెడ్డి, శ్రీకాంత్, స్వాతి, శ్రావణ్, వెంకటేష్, నాగరాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులు కాపాడుకోవాలి

కాశిబుగ్గ: వినియోగదారుల హక్కులకు భంగం కలిగితే న్యాయం కోసం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్‌ను ఆశ్రయించవచ్చని కమిషన్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ సాయి రమేష్, అడ్మిన్ చైర్మన్ డాక్టర్ రామానుజస్వామి, రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి తెలిపారు. వినియోగదారుల హక్కులు, రక్షణపై వరంగల్ రైల్వే స్టేషన్‌లో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల చట్టంపై అందరు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఏ వస్తువును కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. అనంతరం, స్టేషన్‌లోని ప్లాట్‌ఫాంలలో ఎమ్మార్పీ ధరలకు వస్తువులు అమ్ముతున్నారా లేదా అని ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు.

వితంతువులకు బాలవికాస చేయూత



వితంతువులు వారి పిల్లలతో ప్రతినిధులు

కాజీపేట రూరల్: వితంతువులు, వారి పిల్లలకు బాలవికాస చేయూతనిచ్చి అండగా ఉంటోందని జన వికాస ప్రెసిడెంట్ లూర్దు మర్రెడ్డి అన్నారు. కాజీపేట ఫాతిమానగర్ బాలవికాస ట్రైనింగ్ సెంటర్‌లో వితంతువులు, వారి పిల్లలకు శనివారం చేయూతనందించారు. ఈ సందర్భంగా మర్రెడ్డి మాట్లాడుతూ సమాజంలో వితంతువులకు ఆపన్న హస్తం, నిత్యావసర సరుకులు, 292 మంది పిల్లలకు ఆర్థిక సాయం, బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేసినట్లు వివరించారు. బాలవికాస సోపార్ కెనడా దాతల ద్వారా రూ.11 లక్షలు ఆర్థిక సాయాన్ని అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిద్దిపేట, జనగామ, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, నాగర్ కర్నూల్, మహబూబాబాద్ జిల్లాల నుంచి 292 యువ వితంతువులు, వారి పిల్లలు, బాలవికాస మహిళా అభివృద్ధి పథకం మేనేజర్ లత, జ్యోతి, సరళ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా సఖి

కాజీపేట అర్బన్: ఆపదలోని మహిళలు, బాలికలు సఖి వన్‌స్టాప్ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సఖి వన్‌స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ వినీల సూచించారు. 45వ డివిజన్ పరిధిలోని తరాలపల్లి గ్రామంలో సఖి వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో తరాలపల్లిలోని టైలరింగ్ కోచింగ్ సెంటర్‌లోని మహిళలకు మహిళా చట్టాలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వినీల మాట్లాడుతూ ఆపదలోని మహిళలు 0870 - 2452112 లేదా టోల్‌ఫ్రీ నంబర్ 181లో సంప్రదించాలని కోరారు.

బాధితులకు ఆర్థిక సాయం అందజేత



దామెర: మండలంలోని దుర్గంపేట గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ కూనమల్ల సురేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం సభ్యులు శనివారం బాధిత కుటుంబానికి చేయూతనిచ్చారు. సురేందర్ చిత్రపటానికి నివాళులర్పించి రూ. 1,55,000 చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి, కోశాధికారి సత్యం, ఉపాధ్యక్షుడు సూరిబాబు, స్వామి, భరోసా ఇంచార్జి అబ్దుల్ సత్తార్, సర్వేశ్వర్ రావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రఫీ, వరంగల్ జిల్లా కార్యదర్శి రమేష్, కోశాధికారి రాజు, మండల అధ్యక్షుడు ప్రవీణ్, రమేష్, లక్ష్మణ్, సతీష్, కమల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ను కలిసిన ఎమ్మెల్యే 'చల్లా'



సీఎంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు: సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందించి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన దామెర, నడికుడ మండల కేంద్రాల్లో పోలీస్ స్టేషన్‌ల ఏర్పటు చేయాలని, వాటికి భవన నిర్మాణాలు నిర్మించాలని కోరారు. పరకాల, ఆత్మకూరు, దామెర, నడికుడ, గీసుకొండ, సంగెం మండలాలకు రహదారుల పునరుద్దరణ, కొత్త రహదారుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ధర్మారెడ్డి కోరారు. స్పందించిన సీఎం కేసీఆర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే చెప్పారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

శాయంపేట : అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా నాయకుడు గొడుగు వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించి పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రాజుకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నప్పటికీ పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. ప్రధానమంత్రి అవాస్ యోజన ద్వారా నిరుపేదలందరికీ ఇళ్లు కట్టించాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలందరికి డబుల్ బెడ్రూం ఇళ్లు కటిస్తామని నమ్మబలికి హన్మకొండ జిల్లాలో ఒక్క ఇళ్లు ఇవ్వలేదన్నారు. తక్షణమే పేదలందరికి గృహలక్ష్మీ పథకం ద్వారా రూ. 10లక్షల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలనే డిమాండ్‌తో జూలై 3వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి మామిడి రమేష్, అధ్యక్షుడు బొట్ల కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మంద సురేష్, టీఎంకేఎంకేఎస్ మండల కార్యదర్శి మొరె కుమారస్వామి, పైడి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై ప్రసాద్

ఆత్మకూరు: ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రసాద్ కోరారు. మండలంలోని హౌజుబుజుర్గులో శనివారం ప్రజలకు ఆన్‌లైన్ మోసాలను అరిట్టేందుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ షాపింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. అలాగే అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఏటీఎం నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు అడిగితే చెప్పొద్దని అన్నారు. సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీ నంబర్లు ఎవరికీ షేర్ చేయవద్దని, అలాంటి ఫోన్ కాల్స్ వస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆన్‌లైన్ బెట్టింగు యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. యువకులు, విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రబియాబీహుస్సేన్ పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు జాగ్రత్తలు పాటించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కమలాపూర్: క్షయ వ్యాధి నిర్మూలనకు తగిన జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ విజేందర్‌రెడ్డి సూచించారు. జాతీయ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అంబాల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని శ్రీరాములపల్లిలో నిక్షయ్ దివాస్ ఆరోగ్య మేళాను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ 2025 సంవత్సరంలోపు క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలన్నారు. రెండు వారాల నుంచి దగ్గుతో పాటు టీబీ లక్షణాలు ఉన్నవారు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఈపీ సూపర్ వైజర్లు శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ ఉమ, ఉపసర్పంచ్ మనోజ్, హెచ్‌ఈఓలు రవీందర్, ప్రభాకర్, ఎన్‌జీఓ ప్రతినిధులు తిరుపతి, కరుణాకర్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్



ఐనవోలు: ఎల్‌ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే

ఐనవోలు: రాష్ట్రంలోని నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందని బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండలంలోని పంథిని గ్రామానికి చెందిన దాట్ల నైనిక ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందింది. నిరుపేద కుటుంబానికి ఆమె ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక నాయకులను కోరారు. స్పందించిన నాయకులు ఎమ్మెల్యే రమేష్ దృష్టికి తీసుకెళ్లగా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ. లక్ష ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. కాగా శనివారం ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారుకు ఎల్‌ఓసీని అందించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శ

ఐనవోలు: మండలంలోని ఊకంటి శ్రీరంగరావు మృతిచెందగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. శ్రీరంగరావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే గ్రామానికి చెందిన పలు మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ కట్కూరి రాజమణి, మండల పార్టీ అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి, మిద్దెపాక రవీందర్, సింగారపు రాజు, పల్లకొండ సురేష్, బెన్‌సన్ తదితరులు ఉన్నారు.

మహిళపై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న కేపీఎస్‌పీఎస్ కార్యకర్తలు

కాజీపేట: కాజీపేట మండలం కమలాపూర్ మండల కేంద్రంలో ఒంటరి మహిళపై దాడి చేసి దారిని కబ్జా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేపీఎస్‌పీఎస్ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ కలెక్టరేట్‌లో సిబ్బందికి శనివారం వినతిపత్రం సమర్పించారు. కమలాపూర్ గ్రామం నుంచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గురిమిళ్ల రాజు ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకున్నారు. మొగిళిచర్ల లక్ష్మమ్మ కుటుంబంపై దాడికి పాల్పడిన ఉపాధ్యాయుడు భిక్షపతిపై చర్య తీసుకోవాలని కోరారు. బాధితులపై పోలీసులు నమోదు చేసిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని నినాదాలు చేశారు.